కాదంబరి కథాసారం

- చేవలి సుబ్రహ్మణ్యం



mohan
PUBLICATIONS
Mohanpublication.com
Granthanidhi.blogspot.in

శ్రీరస్తు.

కాదంబరీ కథాసారము.

ఇది

చేవలి సుబ్రహ్మణ్యశాస్త్రి

విరచితము.

శ్రీశారదాముకుట ముద్రాక్షరశాలయందు
అచ్చువేయించి
ప్రకటించె.

మొదటికూర్పు ౧౦౦౦.

వెల రు ౦-౨-౦.

PRINTED AT THE S. S. M PRESS, VIZAG, 1904.

భూమిక.

ఈగ్రంథము ముఖ్యముగాఁ గాదంబరినిగూర్చి చెప్పునదగుటచేఁ గాదంబరి యనఁబడు. ఇందలికథ పురాణంబులఁగనఁబడమిచేఁగల్పితమనితోఁచు. ఇది రెండు భాగంబులు గలది. అందుఁ బూర్వభాగంబు భట్టబాణునిచేతను, ఉత్తరభాగంబు తత్పుత్రునిచేతను జేయఁబడె. అతనిపేరు దెలియదు. భట్టబాణుఁడు హర్షచరితంబుఁ గూడ రచియించె. పైగ్రంథద్వయంబును గల్పనా కాఠిన్యముల కాస్పదంబు. మొదటిది, సంస్కృతంబున నున్న గద్యగ్రంథములలోఁ బెద్దది.

భట్టబాణుఁడు మఱియొకఁడు గలఁడు. అతఁడు ఉషాపరిణయ నాటకమును, పార్వతీపరిణయ నాటకమును, శృంగారభూషణ భాణంబునను మూఁడు గ్రంథములు చేసెను. ఉషాపరిణయ నాటకమున "పద్యేపటీయాన్కిల కాళిదాసో గద్యే పటీయా

న్కాలభట్టబాణః। పద్యేచ గద్యేచ పరం పటీయాన్వా త్స్యాయనో వామనభట్టబాణః" (పద్యకవితయం దు గాళిదాసుఁడును, గద్యకవితయందు భట్టబాణుఁడును, ఆయుభయకవిత్వమునందు వాత్స్యాయనుఁడగు వామన భట్టబాణుఁడును, మిక్కిలి సమర్థులు) అనియుండుటనుబట్టి కాదంబరీకర్త కాళిదాసుకంటెఁ బ్రాచీనుఁడో, సమకాలికుఁడో యగునియు, వామన భట్టబాణుఁడు వారికంటె నర్వాచీనుఁడనియుఁ దేలు.

మఱియు చంద్రాపీడ వైశంపాయనులమును, కపింజల పుండరీకులమును, కాదంబరీ మహాశ్వేతలకును మిగుల సఖ్యంబుగలదు. వారిలో మహాశ్వేతా శాపమువలన వైశంపాయనుఁడు మృతుఁడగుట విని చంద్రాపీడుఁడు మృతినొందుటయు, మహాశ్వేతా వియోగము సైఁపక పుండరీకుఁడు మృతినొందుటను జూచి కపింజలుఁడు లోకాంతరమునకు సయితము వెళ్లుటయును, మహాశ్వేతా వివాహమునకు వల

కుఁ గాదంబరి పెండ్లి మానుకొనుటయును, గురుజ
నంబు నతిక్రమించుటచేఁ గపింజలుఁ డింద్రాయుధం
బను నశ్వంబగుటయును, అవినయంబుచేఁ బుండరీ
కుఁడు పూర్వజన్మవాసనతో వైశంపాయన శుకజ
న్మంబుల నొందుటయును సంభవించె. దానింబట్టి వి
చారింప నీకథయవిచ్ఛిన్నమిత్రత్వంబును, పునర్జన్మం
బును, తజ్జన్మసంస్కారంబును ముఖ్యముగా బోధిం
చుచున్నది.

కాదంబరి కథ దురవగాహంబుగ నుండుటచేఁ
దాని సంగ్రహించి కాదంబరీ కథాసారమని పేరుఁ
బెట్టి సులభముగఁ దెలుఁగున గద్యమయముగా వ్రా
సినాఁడను.

విశాఖపట్టణము.
1-12-1904.

చేవలి సుబ్రహ్మణ్యము.
సంస్కృతపండితుఁడు.
లండన్ మిషన్ హైస్కూల్

ఈకథయందుంగల స్త్రీపురుషులు.

అరిష్ట = శత్రుని రెండవ కుమార్తె.

ఇంద్రాయుధము = చంద్రాపీడుని యశ్వంబు. ఋషి శాపముచేఁ గపింజలుఁడు గుఱ్ఱమయ్యె.

కపింజలుఁడు = ఒకఋషి. పుండరీకుని మిత్రుఁడు. ఋషిశాపముచేఁ జంద్రాపీడుని వహించు నింద్రాయుధమను నశ్వంబయ్యె.

కాదంబరి = మదిరా చిత్రరథుల పుత్త్రిక. నాయిక.

కుమారపాలితుఁడు = శూద్రకుని మంత్రి.

కేయూరకుఁడు = కాదంబరి సేవకుఁడు.

గౌరి = హంసుని భార్య. మహాశ్వేతకుఁ దల్లి.

చండాలకన్య = చిలుకను దెచ్చిన స్త్రీ. బోయత.

చంద్రాపీడుఁడు = తారాపీడుని కుమారుఁడు. కథానాయకుఁడు. పుండరీకుని శాపముచేఁ జంద్రుఁడు చంద్రాపీడుఁడాయెను. ఇతఁడు వైశంపాయ

నుఁడు చనిపోయిన సమాచారము విని చనిపో
యి తాను శూద్రకుఁడుగాఁ బుట్టె.

చిత్రరథుఁడు=దత్తుసుతను మునికొని బుట్టెను. గం
ధర్వుఁడు. భార్య మదిర. కూఁతురు కాదంబరి.

జాబాలి=ఒకఋషి. త్రికాలజ్ఞుఁడు. పుత్రుఁడు హా
రీతుఁడు. వారియాశ్రమమునందుఁ గొంతకాల
ము చిలుకయుండె.

తరళిక=మహాశ్వేత దాసి.

తాంబూలకరండవాహిని= పేరు పత్రలేఖ. తాం
బూలమునిచ్చుస్త్రీ. చంద్రాపీడుని సేవకురాలు.

తారాపీడుఁడు=ఉజ్జయని నగరమునకు రాజు. భా
ర్యవిలాసవతి. కుమారుఁడు చంద్రాపీడుఁడు.

త్వరితకుఁడు=చంద్రాపీడుని యనుచరుఁడు.

పత్రలేఖ=చంద్రాపీడుని సేవకురాలు. రోహిణి
దైయొప్పుట్టె.

పుండరీకుఁడు= ఒకఋషి. కపింజలుని పుత్రుఁడు.

చంద్రుని శాపముచే వైశంపాయనుఁడయ్యె.

మదలేఖ=కాదంబరిదాసి.

మదిర=గంధర్వస్త్రీ. చిత్రరథుని భార్య. కాదంబరికిఁ దల్లి.

మనోరమ=శుకనాసుని భార్య. పుత్రుఁడు వైశంపాయనుఁడు.

మహాశ్వేత=గౌరీహంసుల పుత్రి. మారుపేరు హంసి. కాదంబరికి సఖి. పుండరీకుని ప్రేమించె.

మేఘనాదుఁడు=వలాహకుని కుమారుఁడు.

వలాహకుఁడు=సేనాధిపతి. పుత్రుఁడు మేఘనాదుఁడు.

విలాసవతి=తారాపీడుని భార్య. కొడుకు చంద్రాపీడుఁడు.

వైశంపాయనుఁడు=శుకనాసుని పుత్రుఁడు, చంద్రాపీడుని ముఖ్యమిత్రుఁడు. ఇతఁడు పూర్వజ

ష్యమునం బుండరీకుండు. మహాశ్వేతశాపముచేం జిలుకయయ్యె.

శుకనాసుండు=తారాపీడుని మంత్రి. వైశంపాయనుని తండ్రి.

శూద్రకుండు=విదిశానగరమునకు రాజు. ఇతండుపూర్వజన్మమునందు జంద్రాపీడుండు.

శ్రీ=లక్ష్మి. శూద్రకుని దగ్గఱకుం జిలుకను దెచ్చిన చాండాలి. పూర్వజన్మమునం బుండరీకుని తల్లి.

శ్వేతకేతువు=ఒక దేవర్షి. ఇతనికిని, పద్మవనలక్ష్మికిని బుండరీకుండు పుట్టె.

హంసి=మహాశ్వేతకు మాఱుపేరు.

హంసుండు=ఒక గంధర్వుండు. భార్య గౌరి. అతని పుత్రి మహాశ్వేత.

హారీతుండు=జాబాలి పుత్రుండు. వారి యాశ్రమమందుం గొంతకాలము చిలుక యుండె.

శ్రీ ర స్తు.

కాదంబరీకథాసారము.

పూర్వకాదంబరి.

లవదేశంబునందున్న వేత్రవతీతీరమునందు వి
ను పట్టణం బొకటిగలదు. దాని శూద్రకుఁడ
ు పాలించుచుండె. అతఁడంతఃపురస్త్రీవిర
మిత్రబృందముతో శాస్త్రగోష్ఠివినోదంబునఁ
ఁబుచ్చుచుండె. అంత నొకనాఁడు సూర్యో
మునఁబ్రతీహారివచ్చి యో రాజోత్తమా! ద
థమునుండి యనుచరునితోఁ జండాలకన్య
కై పంజరముతోఁ జిలుకనుఁ బట్టుకొనివచ్చి
మున మహాలక్ష్మివలె నున్నదని చెప్పె. అమా
రాజు సంతోషింపవి తప్పేమి? యని శెలవెల
రాజు దానిసౌందర్యముఁజూచి కూర్చుండు

మని చెప్ప దాని యనుచరుండు పంజరములోని వై
శంపాయనమను శుకమును రాజునెదుటఁబెట్టి తమ
సన్నిధినుండఁదగినదని నాప్రభుపుత్త్రిక యుపాయ
నముగ సమర్పించెనని సారముగా వెల్లె. ఆశుకము
రాజుతట్టుతిరిగి కుడికాలెత్తి జయయని ముందుగఁ
బలికి పిమ్మట "కన్నీళ్లతో స్నానము సేయునట్టియు
నిత్యము శోకాగ్నిచేఁ గాఁగునట్టియు నీ శత్రుకాంత
లు విముక్తాహారలగుచున్నారు" అని నృపునిఁ బ్రశం
సించె. రాజు దాని విని చెంతనున్న కుమారపాలితుఁ
డను మంత్రితోనిట్లనియె. ఈపక్షి వాగ్వైఖరి యెంతటి
దికదా. పూర్వజన్మజ్ఞానముంబట్టి కాని యిట్టిశక్తి ల
భింపదనుచుండ మధ్యాహ్నమయ్యె. రాజవల్లభుఁ
డు సభ్యులకును, చాండాలకన్యకును సెలవిచ్చి యా
కీరంబును తాంబూలకరండవాహినికి నొప్పగించి
తా నాహ్నికము దీర్చుకొన వెళ్లి పరివారముతోఁ దిరి
గి యాస్థానమండపమునకు వచ్చె. అంతిపురంబు
నుండి చిలుకను రావించె. నీవెవతెవు? నీపుట్టువేమి?

యని రాజడుగ నదియిట్లనియె. ఓరాజోత్తమా! క
థపెద్దదయినను జెప్పెదవినుమని మొదలుపెట్టె.

వింధ్యాటవియందు దండకారణ్యములోఁ గావే
రీతీరంబున నగస్త్యాశ్రమంబు పొంతఁగలదు. తత్సమీప
మునఁ బంపయను సరస్సుగలదు. అచ్చటనున్న చె
ట్టుతొఱ్ఱలోఁ దల్లిలేనిపిల్లనై యుంటిని. నాతండ్రి న
న్నుఁ బోషించుచుండె. ఒకనాఁ డొకశబరుఁడు వ
చ్చి నాతండ్రి మొదలయినవారిని వేఁటాడి చంపె.
దైవయోగంబున నేను బ్రదికివచ్చి డప్పినొంది మూ
ర్ఛిల్లితిని.

అంత జాబాలితనయుండైన హారీతుఁడు స్నాన
మునకు వెళ్లుచు నన్నుఁ దీసికొని పద్మసరస్సునకు వె
ళ్లి తాను స్నానముచేసి నాకు నీరువట్టి యాశ్రమ
మునకుఁ, దిరిగి తీసికొని వెళ్లెను. జాబాలి నన్నుఁజూ
చి మునులతో నిది దీనియవినయఫలము ననుభవిం
చుచున్నదని చెప్పె. వారది యేమనియడుగ నతఁ
డిట్లనియె. అవంతిదేశమున నుజ్జయినీనగరమునందుఁ

తారాపీడుఁడను రాజుగలఁడు. అతనిభార్య విలాసవతి. మంత్రి శుకనాసుఁడు. మంత్రిభార్య మనోరమ. రాజమంత్రులు సంతతిలేక వ్రతములు సేసిరి. పిమ్మట నొకనాటిరాత్రి రాజుదనభార్యనోటఁ బూర్ణచంద్రమండలము ప్రవేశించినట్లును, మంత్రియగు శుకనాసుఁడు దనభార్యయొడిలో వికసించిన పుండరీకంబుంచఁబడినట్లును, గలఁగిన మఱునాఁటి యుదయమున నొండొరులు స్వప్నమునుగూర్చి చెప్పుకొనిరి. పదంపడి మనోరమా విలాసవతులు గర్భమును ధరించిరి. ఒకదినమునందె కుమారులను గనిరి. రాజపుత్రునకుఁ జంద్రాపీడుఁడనియు, మంత్రికుమారునకు వైశంపాయనుఁడనియుఁ బేళ్లు నెట్టిరి. పుట్టినది మొదలు రాజమంత్రుల పుత్త్రులు మిత్రులుగానుండిరి. ఐదవయేట నక్షరాభ్యాస మిక్కిలికిని జేసి వ్యాకరణాదివిద్యలఁ గఱపఁదగిన యుపాధ్యాయుల నొప్పగించి బడికిఁ బంపిరి. వారు చతుష్షష్టికళలును, చతుర్దశవిద్యలును నేర్చిరి. రాజు విద్యాసంపూర్తియైనకు

మారునింగని సేనాధిపతియైన వలాహకుని నింద్రా
యుధంబను నశ్వరత్నంబును బనుప నాగుఱ్ఱము నె
క్కి వైశంపాయనునితో రాజకుమారుఁడు రాజ
మందిరమునకు వచ్చె. తారాపీడుఁడు మంచిదినము
నఁ దన కుమారుని యువరాజుగాఁ నేర్పర్చి మంత్రి
కినొప్పగించి నీతిని నేర్పించెను. అతఁడు యువరాజ
యి రాజ్యమును బాలించుచుండఁగాఁ దల్లియగు వి
లాసవతి, పత్రలేఖయను దానిఁ దాంబూలకరండవా
హినిగా నొప్పగించె. అతఁడు దానిని దయతోఁ జూ
చుచుండెను. ఒకనాఁడు పత్రలేఖను, వైశంపాయు
నిని, రాజకుమారులను వెంటఁబెట్టుకొని యింద్రా
యుధంబెక్కి దిగ్విజయమునకు నేగె. నలుదిసల రా
జులను లోబర్చికొని వారివలన బహుమానములను
బొంది జయస్తంభములను నిల్పి కైలాససమీపమున
నున్న సువర్ణపురమున విడిసె. దిగ్విజయముఁ జేయ
మూఁడేళ్లువట్టె. ఒకనాఁడింద్రాయుధమ్ము నెక్కి
యొంటరిగా నరణ్యమునకు వెళ్లి వేఁటాడుచుఁ గిన్నర

ద్వంద్వమును జూచె. దానిఁ బట్టఁదలఁచి గుఱ్ఱము మీఁదవడిగా వెళ్లఁగా జేతికి దొరకినట్లయి యదిగడు దూరము దీసికొని వెళ్లి మాయమయ్యె. అతఁడు దప్పిఁగొని జలాశయము వెదకుచు నచ్ఛోదసరస్సును జూచి, అందు గుఱ్ఱమునకు నీరునెట్టి, తాను నీరు ద్రావి యొడ్డునఁగూర్చుండి యుండఁగా గానము వినఁబడె. మరల నశ్వంబెక్కి శబ్దముఁబట్టి యుత్తర దిక్కున కేగి సిద్ధాలయమును, అందుఁ జంద్రశేఖరుని సేవించుచున్న షోడశవర్షదేశీయురాలును, గంధర్వకన్యయునగు మహాశ్వేతను జూచె. దానిరూపునకచ్చెరువొంది పాటయగువఱకునుండె. ఆమె చంద్రశేఖరునకుఁ బ్రదక్షిణ నమస్కృతులొనర్చి వెళ్లఁబోవునపుడు చంద్రాపీడునిఁ జూచి 'ఓ మహాత్ముఁడా! నాయింటికివచ్చి యతిథిపూజఁ గొనుము', అనఁగా నతఁడామెతో గుహకేగి పూజవడసి సుఖముగనుండె. ఆమె సంధ్యోపాసనాదికము దీర్చికొని 'నీవమా చాగమేమి?' యని యడుగ గుఱ్ఱమెక్కి నదిమొదలు

కొని కిన్నరమిధునమును జూచిన వఱకు జరిగిన వృత్తాంతముఁ జెప్పె. అంతనతఁడు నీవృత్తాంతంబేమి? పలుయిట్లు మునివ్రతమాచరించుచుంటివని యడుగ నిమేషమాత్రము ధ్యానించి విచారంపడి ధైర్యము తెచ్చికొని కన్నులఁదుడిచికొని ఓరాజపుత్రుఁడా! నిర్భాగ్యురాలనైన నావృత్తాంతముతో నీకేమిపని? ఐనను గోరితివిగాన జెప్పెద. స్వర్గమున గంధర్వాప్సరః కులంబులు పదునాలుగున్నవి. అందు దక్షసుత యను, మునికిని గంధర్వుఁడగు చిత్రరథుఁడు పుట్టె. వానిభార్య మదిర. వారిపుత్రిక కాదంబరి. అతఁడు గంధర్వులకు రాజు. హేమకూటగిరియందు వసించి చైత్రరథమను క్రీడోద్యానమును, అచ్ఛోదమను సరస్సునుగల్పించెను. దక్షుని రెండవ పుత్రియైన నరిష్ట హంసునిగనె అతనిభార్య గౌరి. అతఁడు కింపురుషవర్షమునఁ జిత్రరథుని చేత నభిషిక్తుఁడై హేమకూటగిరియందు గౌరితోవసించె. నేను వారికూఁతురను. నాపేరు మహాశ్వేత. కాదంబరికిని నాకును మిక్కి—

లి. స్నేహము. ఇద్దఱము సంగీతము నేర్చుకొంటిమి. నావిచారముంబట్టి నా పెండిలిగుఱుగు వఱకు నాపె పెండిలిజేసికొనననని ప్రతిజ్ఞజేసె. ఒకనాఁడు నా తల్లియైన గౌరితో నచ్ఛోదసరస్సునకు వచ్చితిని. నా తల్లిస్నానము సేయుచుండ నేను సఖియగు తరలికతో నాసమీపమున సంచరించుచు గాలికివచ్చిన తావినిమూర్కొని యావాసనంబట్టి వెళ్లి పారిజాతపుష్పమును జెవిఁబెట్టికొనియున్న యష్టాదశవర్షదేశీయుఁడగు మునిపుత్రుంజూచితి. చూడఁగ చేనాంగోరులకు రక్తిగలిగె. అతని సఖుఁడైన కపింజలునిఁజూచి 'ఓమహాత్ముఁడా! ఇతనివృత్తాంతమేమి? పూవెక్కడిది? యనియడుగ నతఁడు నవ్వి యింకవలన నీకేమిలాభము? అయినను జెప్పెదవినుమని ఓయింతీ! శ్వేతకేతువను దేవఋషి మందాకినికిఁ బోవుచుండ నతనిఁ బద్మవనలక్ష్మి మోహించి వెంటనె పుండరీకవనంబునఁ బుత్రునిగని తెచ్చికొనివచ్చి యిదిగో నీకుమారుఁడని తండ్రికి నప్పగించె. అతఁడు పుత్రునకుఁ

బుండరీకుఁడని పేరు వెట్టి యుపనయనాదికము సేసి, సకలవిద్యలను నేర్పెను. పుండరీకుఁడు చంద్రమాళినిఁజూడఁగోరి రాఁగా వానికి నందనవనలక్ష్మి యిప్పారిజాతము నిచ్చె ననిచెప్పె.

'ఈ కుటిలప్రశ్నచే నేమి లాభము? అది పుండరీకుఁడు విని నీకు గావలసినయెడలఁ గైకొనుము' నితన చెవినుండి పూవుదీసి నాచెపి నిడునపుడు చెక్కిలికి నతని వ్రేలు దాఁకఁగా నిరువురకును మోహము పుట్టె. అతనికిఁ దెలియకయె చేతినుండి యక్షమాల జారుచుండఁగాఁ గ్రిందపడకుండఁ గైకొని ధరించితిని. అంత నాయక్షమాల యియ్యకుండ వెళ్లవద్దనఁగా నాముత్యాలహారము నిచ్చితిని. అది యక్షమాలయె యని పుచ్చుకొనె. నా తల్లి పిలుచుచున్నదని సఖి చెప్పఁగా నే నామెతో నింటికి వెళ్లితి.

ఆముని పుత్రుఁడు చెట్టుపట్టాపెఁ దమాలరసముతో "తామరతూఁడువలెఁ దెల్లనగుముత్యాలహారముచే నాశ పెట్టఁబడిన నామనస్సు హంసవలె నీ

చేఁగొనిపోఁబడె" అనిపత్రిక వ్రాసి నాసఖియగు త
రళికచేఁ బంపనది నేనొంటరిగా నున్నపుడు తెచ్చి
యిచ్చె. అంత నేనాపత్రికఁ జదివి యామునిపుత్రు
నిఁ దలంచుచు హర్మ్యంబెక్కి యొంటరికత్తెనై వి
రహము సైఁపలేకుంటిని. అంతఁ జంద్రోదయ మగు
చుండఁ బుండరీకుని మిత్రుఁడయిన కపింజలుఁడు చే
తులు జోడించుకొని దగ్గఱకువచ్చి నాతో నిట్లనియె.
ఓగంధర్వపుత్రీ! మహాశ్వేతా! నిన్నుఁ జూచినది
మొదలు నామిత్రుఁడగు పుండరీకుఁడు కామవశం
వదుఁడై యున్నాఁడు. నేఁజేసిన శీతలోపచారము
లు విఫలములయ్యె. నిన్నుఁజూచిన యెడల జీవించు
ను. లేనియెడలఁ జనిపోవును. మునిపుత్రునిఁ బ్రతికిం
పఁగోరుదేని రమ్మని చెప్పెను. అందుకు నేనేమిచె
ప్పుటకుఁ బాలుపోక చింతించుచుండఁగా, నాతల్లియ
చ్చటికివచ్చి నాతోఁజెప్పకయె వెళ్లెను. అప్పుడు నే
ను సఖితోను గపింజలునితోను వెళ్లుచుఁ బుండరీకు
నియందుఁ దగిలిన మనస్సుగలదాననగుచు వెళ్లునం

11

తలో మునికుమారుఁడు మన్మథతాపము సైఁపమిఁ బ్రాణముల విడిచిపెట్టెను. అట్టిస్థితినిఁ జూచి యేడ్చి యీసునగసనమునవస్సు గాల నైతిని. ఒకదివ్యపురుషుఁడు చంద్రమండలంబునుండి దిగివచ్చి 'ఓమహాశ్వేతా! యేడువకుము, తిరిగియితనితో నీకుసమాగమమగునని నన్నూరార్చి మునిపుత్రునిం జంద్రమండలమునకుం దీసికొనిపోయె. కపింజలుఁడు విడువిడుమని యాదివ్యపురుషుని వెంబడించెను. నేను జూచుచుండఁగా వారు చంద్రమండలముఁ జొచ్చిరి. నాప్రాణేశ్వరుం దిరిగి కలయుకోరితో జీవములఁబాయక చంద్రశేఖరుని నారాధించుచు నప్పటినుండియు నీసిద్ధాలయమున నున్నదాన నని తనవృత్తాంతము సెప్పి తిరిగి యేడువ మొదలువెట్టె.

చంద్రాపీడుఁడు నామె నోదార్చి మిగిలిన రాత్రి వెళ్లఁబుచ్చె. ఉదయమున నతఁడును మహాశ్వేతయును స్నానముసేసి నిత్యకృత్యములు దీర్చికొనియుండఁ గాదంబరి దగ్గఱనుండి కేయూరకుఁడును,

తరళికయును వచ్చిరి. రాఁగా, 'ఓతరళికా! కాదంబ
రి పెండ్లినిగూర్చి యేమిజరిగెన'ని మహాశ్వేత యడు
గఁ గేయూరకునకుఁ దెలియునని యదిచెప్పె. కే
యూరకుఁడు. 'ఓ మహాశ్వేతా! నీవు లేనందునఁగా
దంబరి స్వల్పసుఖమును గూడ గొప్పదుఃఖముగాఁ
దలంచుచున్నపుడు పెండ్లిని లెక్కించునా? ఇంటి
యొకాక నింటనుండుటయె తప్పని యెంచుచున్నది.
ఏమిచెప్పెద!' అని యూరకుండె. అంతనామె, 'ఓ
కేయూరకుఁడా! వెంటనే యచ్చటికి వెళ్లు. నేనును
నీవెంటనేవచ్చి సఖిని జూచెదన'ని కేయూరకునినం
పి రాజునుజూచి ఓరాజా! గంధర్వరాజధానిని,
అందున్న కాదంబరినిఁ జూడఁగోరినచో నాతోర
మ్మనిచెప్పెను. రాజు నామెయు బయలుదేఱి తిన్న
గా హేమకూటమునకు వెళ్లి గంధర్వ రాజధానిని
జూచి కన్యాంతఃపురమును బ్రవేశించిరి.

కాదంబరి కేయూరకునివలన మహాశ్వేతరాక
తెలిసికొని లేచి శ్రీమండపమున మహాశ్వేతతోఁడా

ను గూర్చుండి యాసనమున రాజును గూర్చుండ బె
ట్టి తాను మహాశ్వేతను గౌగలించి తన సఖియగు
మదలేఖచేతఁ జంద్రాపీడునకుఁ బూజ చేయించెను.
తరువాతఁ గాదంబరీచంద్రాపీడులకుఁ బరస్పరాను
రాగ ముదయించెను. రాజు తాంబూలము పుచ్చు
కొని కేయూరకునిచేఁ గనఁబర్పఁబడిన మార్గమునఁ
గాదంబరి యంతఃపురమునకు వెళ్లెను. హంసియ
ను నామాంతరముగల మహాశ్వేతయును, కాదంబ
రి తలిదండ్రులయిన మదిరా చిత్రరథులఁ జూడఁగోరి
లోనికి వెళ్లె. కాదంబరియుఁ దన మందిరంబునకు వె
ళ్లెను. పిమ్మటఁ జంద్రాపీడునకు హేమకూటమును
నివాసముగా గనుపఱుప నతఁడచ్చటనుండెను. అది
మొదలు కాదంబరి చంద్రాపీడునియందుఁ మోహ
వశంవదురాలయ్యె. రాజు నామెనే తలంచుకొను
చుండెను. ఆమె రాజుదగ్గఱకుఁ దనసఖియగు మద
లేఖను పంపి యతని మనస్సు తెలిసికొని తమాలికతో
రాజుచెంతకు వెళ్లెను. అతనితో రెండుగడియలు

కూటలాడి తిరిగి యింటికి వచ్చెను. మఱునాఁడు చంద్రాపీడుఁడు కాదంబరితోను, మహాశ్వేతతోను చెప్పి సెలవు పుచ్చుకొని గుఱ్ఱమెక్కి కేయూరకుఁడు చెప్పినట్లు మహాశ్వేతాశ్రమమునకు వెళ్లెను. అప్పట నింద్రాయుధమెక్కి కేయూరకాదుల ను మరలిపొమ్మని గుఱ్ఱపుడెక్కల జాడలఁ జూచుచు వచ్చి *పాళెమును ప్రవేశించెను రాజుగారిని వైశంపాయనుఁడును, పత్రలేఖయు క్షేమసమాచారమడిగిరి. మహాశ్వేతను జూచుటను, గంధర్వనగరవిశేషంబులను, కాదంబరి సౌజన్యంబును, మదలేఖాతమాలికా కేయూరకాదుల వినయసంపదను జెప్పుచు నతఁ డారాత్రిఁ గడపె.

మఱునాటి ప్రొద్దుట హేమకూటమునుండి కేయూరకుఁడు వచ్చి కాదంబరి మోహితురాలై మిమ్ముఁ జూడగోరుచున్నదని చెప్పెను. పిమ్మట రాజు స్కంధావారమున వైశంపాయనుని నియోగించి,

*దండుదిగినచోటు.

ఇంద్రాయుధము నెక్కి పత్రలేఖతోను, కేయూర
కునితోను హేమకూటమునకు వెళ్లి హంసిని గౌర
వించి విరహతాపముచే హిమగృహముననున్న కా
దంబరితో మాటలాడి నాటిరాత్రియుండి యామె
వినోదముకొఱకుఁ బత్రలేఖను విడిచి తిరిగి హేమకూ
టమునుండి శిబిరము ప్రవేశించె. అపుడే తారాపీ
డునిచేఁ బంపఁబడ్డ దూతవచ్చి నమస్కరించి రెండు
త్తరములిచ్చెను. రాజువానిని విప్పిచదివి సమానా
ర్థముగల రెండవయుత్తరమును వైశంపాయనునకు ని
చ్చెను. అందులో "నాకును నిన్నుఁ జూడఁగోరు
చున్నది. త్వరగారమ్ము" ని యున్నది. చంద్రాపీడుఁ
డు వెంటనే యింద్రాయుధము నెక్కి 'మిత్రుఁడా!
వైశంపాయనుఁడా! నీవు పత్రలేఖ రాకను జూచి
యామెతోఁ రమ్మ'ని వైశంపాయనుని స్కంధావార
మున నియోగించి స్వల్పపరివారముతో వెడలి రేయిం
బగళ్లు పెద్దయడవిలో వెళ్లుచు జరద్ద్రావిడధార్మికుఁ
డు వసించియున్న చండికాలయముంగని అక్కడ

రాత్రిఁగడిపియుదయమున మెల్లఁగా నుజ్జయినిఁజేరె ను. తలిదండ్రుల నమస్కరించి శుకనాసుఁడు మొదల యినవారితో మాటలాడియంతఃపురముననివసించె.

కొన్నాళ్లకు వలాహక పుత్రుఁడైన మేఘనాదుఁడు పత్రలేఖను దీసికొనివచ్చి చంద్రాపీడునకు నొప్పగించెను. రాజు సంతోషించి చూపుచే మేఘనాదుని గౌరవించి యతని విడిచి పత్రలేఖ నాదరించి యామెతో రహస్యమునఁ గూర్చుండి మహాశ్వేతా కాదంబరుల కుశలవార్త చెప్పుమన దేవా! నీవువిడిచివచ్చినది మొదలు నిన్నేతలంచుచు మోహపరవశురాలనయిన నన్నొకనాఁడు చెయ్యిపట్టుకొనికన్నీళ్లుజాఱవిడుచుచు రాజును రాపించు నుపాయము నీవే యెఱుఁగుదువు. రావలసినదని నేనుబలాత్కరించి వర్తమానము చేయుట సరిగానుండదు. నేను జనిపోవుటయును సరికాదని కాదంబరి యిట్లు చెప్పె.

పూర్వభాగము సమాప్తము.

ఓ పత్రలేఖా! నీచేత రాజకుమారుఁ డొకప్పుడు తీసికొని రాఁబడిన నతనిమొనల సెలువఁబడుటకు సిగ్గు వడుమను. అతఁడు జన్మభూమిని కార్యముల ను విడిచి తిరిగివచ్చుట యయుక్తమని చెప్పి తిరిగి౦చుచుఁ గాదంబరియూరకుండెను. నేనామె దుఃఖము ను జూచి మనస్సుకరఁగి యామెనూరడించి ఓకాదంబరి! నీవు విచారింపకుము. నేనచ్చటికివెళ్లి చంద్రాపీడుని రాఁ పించెదనని చెప్పితిని. రాజాసంగతి వి ని కాదంబరీలగ్నచేతస్కుఁడయ్యెను. అంతఃపురము నుండి ప్రతీహారివచ్చి ఆర్యా! అమ్మగారు పత్రలేఖ ను,తమ్మును జూడఁగోరినారని చెప్పఁ బత్రలేఖయు దానును దల్లిచెంతకు వెళ్లి తల్లిచే బుజ్జగింపఁబడిన వాఁడయి కాదంబరినె స్మరించుచు దుఃఖముచేఁ గొన్నిదినములు గడిపి యొకనాఁడు శిప్రానదీతీరంబునకుఁ బత్రలేఖతో రాజు వచ్చి హేమకూటమును

జూచుచుండ నమస్కరించుచు వచ్చి సమీపించిన కే యూరకునిఁజూచి కౌఁగిలించుకొని,అతనివలనఁ గాదంబరీవృత్తాంతమును విని హేమకూటమునకు వెళ్లఁదలంచె. పిదప దశపురంబువఱకు సైన్యమువచ్చిన సంగతి రాజువిని సంతసించి 'ఓపత్రలేఖా! నీవు కేయూరకునితో హేమకూటమునకు నిర్గమించి యచ్చట కాదంబరి నోదార్పుము. నేను శిబిరముతో వచ్చు వైశంపాయనునిఁజూచి యతనితో నాలోచించి వచ్చెద'నని పలికె. మేఘనాదునితోఁ బత్రలేఖను హేమకూటమునకుఁ దీసికొని వెళ్లుమనననంతఱును బయలుదేఱిరి. రాజెపుడు కాదంబరీ వైశంపాయనులను జూచెదనని చింతించుచు మాఱునాఁడు జననీజనకశుకనాసులయాజ్ఞనొంది యింద్రాయుధ మెక్కి పరిమితపరిజనంబుతో నిర్గమించి. త్వరలో స్కంధావారంబుచేరె. అచ్చట వైశంపాయనుని గానక నతఁడేఁడియని వలాహకునినడుగి నతఁడచ్ఛోదంబునకు వెళ్లి విపినంబులలోను, దేవతాస్థానములలో

ను దిరుగుచు జన్మభూమిని మమ్మును దలిదండ్రులను మఱచిపోయెను. మేము పెక్కువిధంబుల బోధించినను బ్రత్యుత్తరమియ్యకుండె. రమ్మని బలాత్కరింప మీరు సైన్యముదీసికొని యుజ్జయనికిఁ బొండనియు, నామనస్సు విరక్తిగనున్నదనియు, ఇచ్చట సంచరింప నిష్టపడకున్నదనియు, మాఱల బలాత్కరించినచోఁ బ్రాణములవిడిచెదననియుఁ జెప్ప నిరాశచేసికొని వచ్చితిమని పలికిరి.

చంద్రాపీడుఁ డామాటలకు మూర్ఛిల్లి కొంతసేపటికిఁ దెలివి తెచ్చుకొని తారాపీడశుకనాసులు వానిరావింప నుపాయమెఱింగినవారని దండుతో నుజ్జయినికి నేగెను. శుకనాసుఁడు వైశంపాయనుని వృత్తాంతంబు నతనివలన విని మనోరమయు, దాను నేడ్వసాగెను. తారాపీడ చంద్రాపీడులు శుకనాసు నోదార్చిరి. చంద్రాపీడుఁ డాదంపతులవ్యేదుపు వినలేక ఓగురుజనమా! సెలవిచ్చినయెడల వైశంపాయనుని దీసికొనివచ్చెదనని పలికెను. ఆమా

టకు శుకనాసతారాపీడులులోనగు వారంగీకరించి
రి. చంద్రాపీడుఁడు గురుజనంబునకు నమస్కరించి
తౌరంగిక పరివారముతో బయలుదేఱెను. అతఁడు
వెళ్లుచుండ వర్షము తటస్థించెను. తడియుచునే పయ
నంబు సేయుచు హేమకూటము నుండి వచ్చుచు
న్న మేఘనాదునిఁ జూచి ప్రేమాస్పదురాలగు ప
త్రలేఖ క్షేమవార్త నడుగకయె వైశంపాయనుని
కుశలం బడిగె.

మేఘనాదుఁడు 'ఓస్వామీ! వైశంపాయనుఁడు
మనలను విడిచి యచ్ఛోదసరస్తీరంబున వెఱ్ఱివాఁ
డైతిరుగుచున్నాఁడు. ఏమి చేయుదు ననెను. రాజ
కని మిత్రుచే నచ్ఛోదసరస్తీరంబునకు వెళ్లి వెదకి కా
నక మహాశ్వేతాశ్రమంబునకు వెళ్లి దుఃఖితురాల
గు నామె దుఃఖకారణము నడిగె.

ఆమె దుఃఖము నణఁచుకొని 'ఓరాజా! నేను కా
దంబరి దగ్గఱనుండివచ్చి నాగుహఁజేరి పుండరీకుని
ధ్యానించి తపమాచరించుచుండ నీవంటి బ్రాహ్మణుఁ

డువచ్చి నన్నుఁజూచి మోహించి నావంక జూడద
రలికను బిబిది యామర్త్యాగ్ర్యుని వారింపుచుంటిని-నాపి
మ్మటఁజంద్రుఁడుదయింపన కాల-నాపీడితుఁడు నన్నా
లింగింపరాఁగానోరిపాపీ! ఆయువుట్గ చిలుకకడు
పునఁబుట్టుమని శపించితిని. వాఁడు వెంటనే పడిచ
చ్చెను. వానితోనున్నవారు నీమిత్రుని మిత్రుఁడని
చెప్ప నేడ్చి క్రిందఁబడితినని. ఇట్లు మహాశ్వేతవలన
వైశంపాయనుని చావు తెలిసికొని చంద్రాపీడుఁ
డు క్రిందఁబడి యేడ్చి ప్రాణములు విడిచెను.

ఇదియిట్లుండ చైత్రరథి హేమకూటంబునఁబత్రలే
ఖవలన రాజుగాక తెలిసి మదలేఖాపత్రలేఖలతోఁ గ
లసి యచ్ఛోదసరస్తీరంబునకువచ్చి యట్టియవస్థను
న్నరాజును జూచి మదలేఖయు,బత్రలేఖయు, రాజై
న చంద్రాపీడుని పరిజనంబును నేడ్వసాగిరి. కా
దంబరి సహగమనము చేయఁదలఁచి మహాశ్వేతను,
సఖీజనంబును, సెలవడిగి చంద్రాపీడుని పాదముల
ను దొడపై నిడుకొని దుఃఖించుచుండె. అపుడుచం

ద్రాపీడునిలోనుండి యొకతేజము చంద్రమండల
ములోనికి బయలువెడలెను. 'ఓమహాశ్వేతా! పుండ
రీకునితో నీకు సమాగమంబు గలుగునని మున్నె చెప్పి
తిని. కాదంబరికిని జంద్రాపీడునకును సమాగమంబ
గును గనుక నతని శరీరంబును దహింపక కాపాడ
వలసినది. శాపము చేసినట్లు జరిగెనని యశరీరవాక్కు
వినఁబడెను. అంతఁ బత్రలేఖ యింద్రాయుధమును
దోలుకొని చంద్రాపీడుఁడు లేనిది యిచ్చటనుండుట
యనవసరంబని యాగుఱ్ఱముతోఁ దాను నచ్ఛోదస
రస్సున మునిగిపోయెను. వెంటనే యా సరస్సులో
నుండి పుండరీకుని మిత్రుఁడగు కపింజలుఁడు గట్టున
కువచ్చెను. మహాశ్వేతయతనిం జూచి యానవాలు
పట్టి 'ఓకపింజలుఁడా! యెక్కడకుఁ బోతివి? పుండరీ
కుని వృత్తాంతమేమి? యని యడిగెను. అతఁడు,
ఓమహాశ్వేతా! దుఃఖించుచున్న నిన్నువిడచి పుం
డరీకదేహము తీసికొని పోవుచున్న దివ్యపురుషుని
వెంబడించి చంద్రలోకమునకు వెళ్లఁ జంద్రుఁడు క

పింజలునితో నిట్లనెను. ఓకపింజలుఁడా! నేను జం
ద్రుఁడను- నాకిరణములచే సంతప్తుఁడై పుండరీకుఁ
డు ప్రాణములు విడుచుకాలమున 'చంద్రుఁడా!
నావలెనీవును బ్రియురాలితో సమాగంబు లేక స్మృ
తి నొందెదవుగాత' మని నన్ను శపింప నేనును గో
పించి నీవును నాతో సమానముగా దుఃఖ మనుభ
వింతువుగాత మని శపించితిని. శాప మగువఱకుఁ
బుండరీకుని శరీరంబు నాచే రక్షింపఁబడును. తరు
వాతఁ బుండరీకుఁడు తిరిగి మహాశ్వేతను పెండ్లి
యాడి సౌఖ్యము నొందునని చెప్పెను. ఈవృత్తాం
తంబును నేను విని శ్వేతకేతుతోఁ జెప్ప నాకసం
బున వెళ్లుచుండఁ దెలియలేమి నొక వైమానికు ను
ల్లంఘించితిని. అతఁడు కోపించి పరిగెత్తెడు గుఱ్ఱము
గుదువుగాక యని నన్ను శపించె. నేను సముద్ర
ముఁబడి పూర్వజన్మజ్ఞానముతో సంద్రాయుధమ,
ను గుఱ్ఱము నయితిని. చంద్రుఁడు చంద్రాపీడుఁడు
గాను, పుండరీకుఁడు వైశంపాయనుఁడుగా నయి

రి. నేను బూర్వాజ్ఞానుసారము చేఁ జంద్రాపీడుని మోయుచు శాపవిమోచనమునకై యిచ్చటకుఁ దీసికొని వచ్చి యచ్ఛోదసరస్సునందలి జలస్నానముచేత శాపవిముక్తుఁడనై యిప్పుడు నిజరూపము నొందితిని.

నీవును బుండరీకుని గలసి వర్ధిల్లుము. శ్వేతకేతువునకు నీవృత్తాంతము చెప్ప నాకు సెలవిమ్మని కపింజలుఁడు బయలుదేఱెను.

పిమ్మటఁ గాదంబరియును, మహాశ్వేతయును, జంద్రాపీడుని పరిజనంబును, చంద్రాపీడుని శరీరమును గాపాడుచుండిరి. కాదంబరి యాజ్ఞచేఁ జంద్రాపీడుని యనుచరుఁడగు త్వరితకుఁ డుజ్జయినికి వెళ్లి తారాపీడునకును శుకనాసునకును జరిగినదంతయుఁ జెప్పెను. అంతమీఁద రాజమంత్రులు తమ భార్యలగు విలాసవతీ మనోరమలను దోడుకొని యచ్ఛోదసరమునకువచ్చి కాదంబరి నోదార్చి చంద్రాపీడుని బట్టుకొని యందఱు నేడ్చి చంద్రాపీడవైశంపాయనులు పునర్జీవితులగుదురని యాశతో నుండిరి.

జాబాలిమహర్షి యిట్లు మునులతో బృహత్కథంజె
ప్పె. ఋషులు దానివిని యాశ్చర్యము నొందిరి. క
థాసమాప్తి కాఁగానే నాకుఁ బూర్వజన్మజ్ఞానము
కలిగి మునుపటివలె సకలవిద్యలయందు బాండిత్యము
కలిగెను. పిమ్మట నామిత్రుఁడగు కపింజలుఁడు గగ
నమార్గమునుండి డిగ్గి జాబాలి యాశ్రమము ప్రవే
శించి శుకమునైయున్న నన్నుఁ జూచి శ్వేతకేతు స
న్నిధికి వెళ్లె.

నేను హారీతుచేఁ బెంపఁబడి ఱెక్కలువచ్చిన ప్రా
రంభమున యుత్తరదిక్కునకు గగనమార్గమున కెగిరి
వెళ్లుచు నడవులను సరస్సులను దాటుచు నెప్పుడు
కాదంబరీ సఖియగు మహాశ్వేత నచ్ఛోదసరస్తీర
మునఁ జూచెదనని పూర్వసంస్కారము వలన వే
యువిధముల దలంచుచు మధ్యాహ్నమున క్షుత్పి
పాసలచేఁ బీడింపఁబడుచు నొకయరణ్యమునఁ జె
ట్టుక్రింద డిగ్గి తగిన మేతమేసి యచ్చటనే విశ్రమిం
చితిని. ఆసమయంబుననే యొకఁడు బంధనముల

తోవచ్చి నన్ను బంధించి చేతఁబట్టుకొనగా 'నీవెవఁడవు? ఏల నన్నుఁ బట్టితి' వని యడుగ నతఁడు ఓ పక్షిరాజా! యిచ్చటకి సమీపమున మాశబరరాజున్నాఁడు. అతని పుత్రిక జాబాలి యాశ్రమమున నీవంటి పక్షి గలదనియు, నది యిప్పుడెగిరి పోయినదనియు, విని దానిం బట్టఁ బెక్కండ్రు శబరులకు నాజ్ఞాపించెను. నాపుణ్యమునుబట్టి నీవు నాచేత జిక్కితివి. చండాల కన్యకు నిన్ను నిచ్చి మెప్పు నొందుదును. అది నిన్ను విడువంగట్ట సమర్థురాలని నన్నుఁ బక్కణమునకుఁ దీసికొని వెళ్లి చండాల పుత్రికకు నిచ్చెను. అది నన్నుఁ జర్మమయపంజరములో నుంచి 'ఓయిమరాచారుఁడా! యిది తండ్రిమాట జవదాఁటిన ఫల'మని యూరకుండె. నేను తిండికుడుపులను మాని మౌనముగానుండి పాపిష్ఠమగు శరీరమును విడిచిపెట్టదలఁచి యుండఁ జాండాలి నాకు మ్రేఁతబెట్టి తినుమని పొడిచినను జీత్కరించితిని. అంత నది 'ఘండేల తినవు? నీరేల త్రాగవు? మాలవాని నీరయి

నను నేలపడ్డపుడు పవిత్రమగును. సందేహించు దానవైన యెడల నిట్టిదుర్దశ నేలపొందితివి? తరువాత విచారపడకుండునట్లు మొదట ప్రవర్తింపవలయు' ననెను. చాండాలి వాక్యము ప్రమాణముగాఁ దలఁచి ఫలాదులను దిని యుండ నాకు నీశ్వరానుగ్రహము కలిగె. ఒక నాఁటి యుదయమున నాపక్కణమంతయు స్వర్గతుల్యముగను, శబరులందఱు దివ్యపురుషులుగను, ఈచర్మపంజరము స్వర్ణమయముగ నాయెను. అపుడు నేను విస్మయము నొంది యీచిత్రము విచారించుచుండఁగాఁ జండాలపుత్రి పంజరముతో నన్ను మీసన్నిధికిఁ దీసికొని వచ్చెను. ఇంతవఱకు నాకుఁ దెలియును. తక్కిన సంగతి యీచాండాలిని నీవు తెలిసికొనుము నేనును వినఁగోరెదనని వైశంపాయనశుక మూరకుండెను.

పదంపడి శూద్రక మహారాజు నీవిచ్చటకు వచ్చిన కారణమేమని దాని నడుగ నది 'ఓయిరోహిణీవల్లభా! చంద్రా! కాదంబరీ ప్రాణనాథా! చంద్రాపీ

డా ! అనిపిలిచి యిట్లు చెప్పఁదొడఁగె. నేను శ్రీని (పద్మవనలక్ష్మిని) ఈశుకము శుకనాస పుత్రుఁడగు వైశంపాయనుఁడు- శ్వేతకేతువునకును శ్రీయను నామాంతరముగల లక్ష్మికిని పుట్టినవాఁడే పుండరీకుఁడు. వైశంపాయన పుత్రుఁడే యీశుకమై యిది యంతయు నీతోఁ జెప్పియే యున్నాఁడు. ఇతఁడు చపలచిత్తుఁడు. కామపరవశుఁడై పుండరీకదేహమును విడిచి రెండు జన్మములెత్తెను. ఈజన్మము నందుఁగూడ నవినయము చేసినయెడల నింతకంటె నధోగతి నొందునని, తండ్రియగు శ్వేతకేతు నియోగముచేతఁ బంజరమున బంధించి యింతకాలము వీని రక్షించితిని. ఇప్పుడు మీయిద్దఱికిని శాపవిమోచనసమయము తటస్థించె. కనుక జరామరణ భూయిష్ఠమగు మానవదేహంబును విడిచి దివ్యదేహంబును ధరించి కాదంబరితోను, మహాశ్వేతతోను జిరకాల సౌఖ్యముమీయిద్దఱు అనుభవింప వలయునని దీని మీచెంతకుఁ దెచ్చితి' నని పలికి నంతటి యొమట గగనమార్గమున

మెఱుపువలె మెఱయుచు నాచాండాలి వెళ్లిపోయెను. అది పోఁగానే శూద్రకుఁడు కాదంబరియందు మోహపరవశత నొంది వెంటనే కాలధర్మము నొందెను. అట్లే వైశంపాయనుఁడును మహాశ్వేతను మోహించినవాఁడై పంచత్వము నొందెను.

అంత నచ్ఛోదసరస్తీరమునఁ గాదంబరి వసంత శోభచే మదనవేదన నోర్వఁజాలక మహాశ్వేతను, మదలేఖను, కనుగప్పి చైతన్యములేని చంద్రాపీడశరీరమును గట్టిగఁ గౌఁగలించుకొనెను. అమృతమువలనఁ బుట్టిన యప్సరఃకులమున జన్మించిన కాదంబరి శరీరస్పర్శచే నిద్రనుండిలేచి నట్లతఁడు బ్రతికెను. పుండరీకుఁడు నభోమార్గమునుండి కపింజలునితో నచ్చటికి వచ్చెను. లజ్జాళువైన మహాశ్వేతయును బుండరీకుఁడును సంతోషముచే నొండొరుల గౌఁగిలించుకొనిరి. ఈవృత్తాంతంబంతయుఁ బరిజనము వలన విని దంపతులగు విలాసవతీ తారాపీడులును, మనోరమా శుకనాసులును, మదిరా చిత్రరథులును, గౌరీ

హంసులు నచ్చటికి వచ్చిరి. అంతలోఁ గపింజలుఁడు
'ఓశుకనాసుఁడా! శ్వేతకేతువు నిన్నుఁగూర్చి యి
ట్లువలికె. నావలన పుండరీకుఁడు పుట్టినను నీయంద
లి స్నేహముచే నన్నుఁ జూడకయే నీచెంతకు వచ్చె
ను. ఇంతియేకాక మఱియొక జన్మమునొంది వైశం
పాయన జన్మంబున నీకుఁ బుత్రుండయ్యె. కానఁ గ్రొ
త్తకోడలయిన మహాశ్వేతతో నతఁడు నీయొద్దనే
యుండఁదగినవాఁడు. నీవు చిరంకాల మట్టి పుత్ర
సౌఖ్య మనుభవింపుము. ఆసంగతి విని యంమలకు
శుకనాసుఁడు మిగుల సంతసించె. పిమ్మటఁ గాదంబరీ
చంద్రాపీడులకును, మహాశ్వేతా పుండరీకులకును,
అచ్చటనే వివాహమయ్యె. పిమ్మటఁ జిత్రరథుఁడు
చంద్రాపీడుని బంధుగులతోఁ దన యింటికిఁదీసికొని
వెళ్లి గంధర్వరాజ్యమునకుఁ బట్టాభిషిక్తునిగాఁ జే
సెను. హంసుఁడుకూడఁ బుండరీకునకుఁ దనరాజ్య
ము నభిషేకము చేసెను.

పిమ్మటఁ గాదంబరి రహస్యమునఁ జంద్రాపీడు

నిఁజూచి 'ఓప్రియుఁడా! దైవయోగముచేఁ బునర్జ
పితులమయితిమి గాని పత్రలేఖ యెచ్చటను గనఁబడ
దేమి? ఆదీనురాలిప్పు డెచ్చటనుండును? ఆర్యపు
త్రా! చెప్పు'మని యడిగెను. అంతనకుఁ జంద్రా
పీడుఁడు 'ఓసుందరీ! శాపముచే మనుష్యలోకమున
జన్మించిన చంద్రుఁడనయిన నాకు సేవకై రోహిణీ ప
త్రలేఖగా జన్మించి యిప్పుడు శాపవిముక్తి సమయ
మని తెలిసికొని యచ్ఛోద సరస్సునందు స్నానము
చేసి దివ్యదేహమును ధరించి తిరిగి రోహిణియై చం
ద్రలోకమున నన్నుఁగూర్చి నిరీక్షించుచున్నది. అచ్చ
టకామె నూరడించుటకు మనము వెళ్లవలసి యున్న
ది' యనిచెప్పె.

పిమ్మటఁ జంద్రాపీడపుండరీకులు కాదంబరీ మహా
శ్వేతలతోఁగూడి సౌఖ్యము ననుభవించుచు హేమ
కూటమున నత్తవారింటఁ బది దినముల నొకదినము
గాఁ గడిపిరి. చంద్రాపీడుఁ డత్తమామలయిన మ
దిరాచిత్రరథుల దగ్గఱ సెలవు పుచ్చుకొని తండ్రియ

గు తారాపీడుని సన్నిధానమునకు వచ్చెను.

పిమ్మట మిత్రుండైన పుండరీకునియందు రాజ్య భార మునుంచి పితృగౌరవముం బట్టి యుజ్జయినియం దును, ఒకపుడు గంధర్వలోకమునందును, రోహి ణీప్రీతిచేఁ జంద్రలోకమునందును, పుండరీక ప్రీతిఁబ ట్టి లక్ష్మీవాసస్థానములగు నుద్యానములయందును, కాదంబరికి నిష్టములగు ప్రదేశములనందు నామెతో వి హరించుచుండె. పెక్కు లేల. కాదంబరీ చంద్రాపీ డులును, మహాశ్వేతా పుండరీకులును, పుండరీక చంద్రాపీడులును, మహాశ్వేతా కాదంబరులు నొం డొరుల విడమిచే నందలు సర్వసౌఖ్యముల నొందు చు సానందకోటి నొందిరి.



0883 - 246 2565
903 246 2565

మోహన్ పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదుట, కోటగుమ్మం, రాజమహేంద్రవరం - 533101.

WWW.MOHANPUBLICATIONS.COM

మావద్ద లభించు గ్రంథములు

1. వ్రతకథలు - పూజలు

1.	శ్రీ వినాయక వ్రతం	వెల రూ.10-00
2.	శ్రీ విఘ్నేశ్వరపూజా-పుణ్యాహవాచనం	30-00
3.	శ్రీ విఘ్నేశ్వరపూజ (కాణిపాకక్షేత్రమాహాత్మ్యంతో)	10-00
4.	సంకష్టహరచతుర్థి శ్రీమహాగణపతి వ్రతం	30-00
5.	వరలక్ష్మీ వ్రతం	10-00
6.	కేదారేశ్వర వ్రతం	10-00
7.	త్రినాధ వ్రతం(కలర్)	10-00
8.	త్రినాధవ్రతం(సాదా)	5-00
9.	క్షీరాబ్ధి వ్రతం	12-00
10.	మంగళ గౌరీవ్రతం	10-00
11.	వైభవలక్ష్మీ వ్రతం ఫోటో యంత్రంతో	25-00
12.	శ్రీలక్ష్మీ కుబేర వ్రతం (ఫోటో యంత్రంతో)	25-00
13.	కనకమహాలక్ష్మీ వ్రతం (కామేశ్వరీపాటతో)	25-00
14.	సంతోషీమాతా వ్రతం	25-00
15.	ఏడు శనివారాల వ్రతం	25-00
16.	సత్యనారాయణవ్రతం	25-00
17.	శ్రీ సువర్చలాహనుమద్దీక్ష	30-00
18.	శివదీక్ష	10-00
19.	కాత్యాయనీ వ్రతం	20-00
20.	సౌభాగ్య గౌరీవ్రతం	20-00
21.	తిరుప్పావై (ధనుర్మాసవ్రతం)	36-00
22.	స్త్రీల వ్రతకథలు	36-00
23.	స్త్రీలవ్రతకథలుస్థూలాక్షరి (నేదునూరిగంగాధరరావుగారి)	54-00
24.	పెళ్ళి పాటలు - స్త్రీలపాటలు (కామేశ్వరిపాటతో)	36-00
25.	సర్వదేవతా పూజావిధానం	25-00
26.	ఆరువ్రతాలు	30-00
27.	రాహుకాలంలోదుర్గాదేవీపూజా	10-00

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

28.	తులసి నిత్యపూజ, తులసీఉపయోగాలు	10-00
29.	శ్రీ చక్ర రహస్య విజ్ఞానమ్	36-00
30.	శ్రీచక్ర పూజావిధానం(పెద్దది)	36-00
31.	లక్ష్మీ - గౌరీ నిత్యపూజ	10-00
32.	శ్రీ సరస్వతీ నిత్యపూజ	10-00
33.	శ్రీ దుర్గానిత్యపూజ	10-00
34.	కాలభైరవ నిత్యపూజ	10-00
35.	శివపూజ	10-00
36.	వీరభద్ర పూజ	10-00
37.	ఆంజనేయ నిత్యపూజ	10-00
38.	నాగేంద్ర స్వామి పూజ	10-00
39.	సుబ్రహ్మణ్య నిత్యపూజ	10-00
40.	రామదేవుని కథ	10-00
41.	శివదేవుని కథ	10-00
42.	లక్ష్మీనరసింహపూజ	10-00
43.	వేంకటేశ్వరపూజ	10-00
44.	బ్రహ్మంగారి నిత్యపూజ	10-00
45.	సూర్య నిత్యపూజ	10-00
46.	నవగ్రహ నిత్యపూజ	10-00
47.	రుక్మిణీ కల్యాణం	25-00
48.	ఉమామహేశ్వర వ్రతం	36-00
49.	శ్రీ కామేశ్వరీ వ్రతం	36-00
50.	16 సోమవారముల వ్రతము	25-00
51.	పార్వతీకల్యాణం	25-00
52.	సహస్రకమలవర్తి వ్రతము	25-00
53.	పంచముఖ ఆంజనేయ పూజావిధానము	36-00
54.	అష్టనాగపూజ	36-00
55.	పూజలు ఎందుకుచేయాలి ?	36-00
56.	ఏ దేవునికి ఏపుష్పాలతో పూజించాలి?	36-00
57.	ఏ దేవునికి ఏప్రసాదం నైవేద్యం పెట్టాలి?	36-00
58.	ఏదేవునికి ఏవిధముగాదీపారాధనచెయ్యాలి?	36-00
59.	ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణలుచేయాలి ?	36-00
60.	హనుమద్ వ్రతం	36-00
61.	పంచాయతన పూజ	63-00
